క్లుప్తంగా

ఘనంగా గంగమ్మ జాతర


గంగమ్మ సేవలో బియ్యపువిత్రారెడ్డి

రేణిగుంట: మండలంలోని కరకంబాడిలో గంగమ్మ జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. గంగమ్మ ప్రతిమను నడివీధిలో ప్రతిష్టించి వేపాకు పందిరి నిర్మించి అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి దర్శించుకున్నారు. స్థానికులు అమ్మవారికి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ శ్రావణి, పీడీ బాబు, జువ్వల దయాకర్‌రెడ్డి, యోగేశ్వరరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భూసర్వేకు సహకరించండి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కనమనంబేడు గ్రామరెవెన్యూలో చేపట్టిన భూసర్వేకు సహకరించాలని వీఆర్ఓ ప్రసాద్ తెలిపారు. ఆయన గురువారం కనమనంబేడు గ్రామంలోని భూసర్వేను ప్రారంభించారు. గ్రామంలోని పంట పొలాలు ఉన్న భూములను సర్వే నంబర్ల ఆధారంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసర్వేలో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ పాల్గొన్నారు.

ఆధునీకరణ పనుల పరిశీలన

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో కల్యాణ మండప ఆధునీకరణ పనులను గురువారం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రూ.34లక్షలతో ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

నగదు పురస్కారం

రేణిగుంట: మండలంలోని గుత్తివారిపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ప్రతిభ చూపిన ఇద్దరు విద్యార్థినులకు గురువారం నగదు పురస్కారాలను అందించారు. పాఠశాల పూర్వ విద్యార్థిని, ఆకాంక్ష సంస్థ ముఖ్య సలహాదారు పేరం రాధికాకిరణ్ 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన శ్రావ్యకు రూ.4 వేలు, ఏడో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన హాసినికి రూ.2వేలు అందజేశారు. హెచ్‌ఎం ఇందిరాంబ, డాక్టర్ పేరం రాగ ప్రియ, కిరణ్‌కుమార్, డాక్టర్ మర్ధాల రవిబాబు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి


సమావేశంలో మాట్లాడుతున్న చెంచయ్య

ఏర్పేడు: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం సీనియర్ కౌన్సిలర్ చెంచయ్య అన్నారు. మండలంలోని అంజిమేడులో గురువారం ఆర్థిక అక్షరాస్యత, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అక్షరాస్యతను సాధించాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం జూనియర్ కౌన్సిలర్ కవిత, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరించండి

శ్రీకాళహస్తి: పురపాలక సంఘ శానిటేషన్ విభాగంలో ఔట్ సోర్సింగ్ కింద పనిచేసే ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం ఇన్‌చార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు.

అన్నదానం


అన్నదానం చేస్తున్న పార్టీ శ్రేణులు

కేవీబీపురం: వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య జన్మదినం సందర్భంగా గురువారం 27 పంచాయతీల్లో నాయకులు, కార్యకర్తలు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలకేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ , అలాగే కేవీబీపురం పీహెచ్‌సీ, అమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, దుస్తులు పంపిణీ చేశారు.

వేలంలో ఆదాయం

పిచ్చాటూరు: మండలంలోని రామగిరి శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయంలో తలనీలాలు, తాత్కాలిక అంగళ్లు, వాహనాల పార్కింగ్‌లకు సీల్డ్ టెండర్ ద్వారా గురువారం వేలంపాట నిర్వహించారు. గుడిమల్లం గ్రూప్ టెంపుల్స్ ఈఓ రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంపాట ద్వారా ఆలయానికి మొత్తం రూ.6.38 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ లత తెలిపారు. తాత్కాలిక అంగళ్లు, పార్కింగ్ మాత్రం ఆడికృత్తిక జరిగే ఆగస్టు నెల 8, 9, 10 తేదీల (3 రోజులు మాత్రమే) వరకే హక్కును పొంది ఉంటారని ఆమె తెలిపారు. సుబ్రమణ్య స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కేఎల్ వెంకటేశ్వర్లు, శ్రీ వాలీశ్వర స్వామి ఆలయ చైర్మన్ సురేష్, సర్పంచ్ సతీష్, ఎంపీటీసీ శోభన్ పాల్గొన్నారు.

గ్రామాల్లో జగనన్న సురక్ష సందడి

- ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించిన ఘనత సీఎం జగనన్నదే
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాం
- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం


పిచ్చాటూరు: రామాపురంలో సర్టిఫికెట్లు పొందిన వారితో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: జగనన్న సురక్ష పథకంతో గ్రామాల్లో సందడి నెలకొందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం మండలంలోని రామాపురం సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిబిరంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సచివాలయ పరిధిలో 709 కులం సర్టిఫికెట్లు, 730 ఆదాయం సర్టిఫికేట్లు, 125 ఆర్‌ఓఆర్ 1బి, 59 ఆధార్‌కు మొబైల్ లింకింగ్, 4 కొత్త రేషన్‌కార్డులు, 7 స్ప్లిట్టింగ్, 2 మరణ ధ్రువీకరణ పత్రాలు, 7 కౌలు రైతుకార్డులు, 111 అడంగళ్లు మొత్తం 1,754 సర్టిఫికెట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఆయన రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దారు మధుసూదన్ రావు, ఏఓ సంజీవ రెడ్డి, సీడీపీఓ శోభారాణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సింగిల్‌విండో డైరెక్టర్ పురుషోత్తం రెడ్డి, విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి గజేంద్ర, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, సర్పంచ్‌లు సుమతి, అన్నాదొరై, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, నాయకులు చలపతిరాజు, మోహన్, చెంగల్రాయ రెడ్డి, విశ్వనాథం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురం మండలంలో..

నాగలాపురం మండలం ఎస్ఎస్ పురం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష శిబిరం ద్వారా గురువారం సర్టిఫికెట్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. సచివాలయ పరిధిలోని మొత్తం 710 సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ పద్మజ తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అపరంజిరాజు, రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై, వైఎస్సార్ టీయూసీ నియోజకవర్గ చైర్మన్ ఎస్ఎం సురేష్, పళ్లికొండేశ్వరాలయ బోర్డు సభ్యులు ఆనంద్, అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బుచ్చినాయుడుకండ్రిగ: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరం అని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మండలంలోని వెస్టువరత్తూరు గ్రామంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 90 శాతానికి పైగా అమలు చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనరు అరణి విద్యానాథరెడ్డి, ఎంపీపీ సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ మున్నెమ్మ, సర్పంచ్ దయాకర్, జేసీఎస్ కన్వీనరు భాస్కర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

550 మందికి ధ్రువపత్రాల పంపిణీ..

వరదయ్యపాళెం: మండలంలోని మరదవాడ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన 11 సేవలకు సంబంధించి 586 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా అందులో అర్హత కలిగిన 550 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఇళ్ల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ చిన్న, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సంక్షేమ పథకాలు

శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు పథకాలు అందుకోని అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని సచివాలయ ఇన్‌చార్జి తిరకాల మల్లికార్జున్‌గౌడ్ తెలిపారు. పట్టణంలోని 28, 29వ వార్డు సచివాలయాల పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. పురపాలక సంఘ ఇన్‌చార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మధురెడ్డి, కన్వీనర్లు దామోదర్‌రెడ్డి, జయగోపాల్, మున్నా రాయల్, మురళిరెడ్డి, అంకమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

జగనన్న సురక్షను వినియోగించుకోండి

రేణిగుంట: జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకుని 11 రకాల ధ్రువపత్రాలను పొందాలని ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రేణిగుంట సచివాలయం-1లో మొత్తం 859 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ, అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం మరే రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరిబాబు, ఈవోపీఆర్‌డీ రత్నమ్మ, సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, వైస్ ఎంపీపీ సుజాత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సీఎం జగనన్న పాలనలోనే సంక్షేమం

సత్యవేడు: పేదల ఇళ్లకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి కావాలని జెడ్పీటీసీ విజయలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని పెద్ద ఈటిపాకం, సత్యవేడు-4 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు మంజుల(సత్యవేడు), రూబెన్(పెద్ద ఈటిపాకం), గోవిందస్వామి(చిన్న ఈటిపాకం) అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా సత్యవేడు-4లో 577, పెద్దఈటిపాకం, చిన్న ఈటిపాకంలో-755 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కే.సుశీల్‌కుమార్ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ కే.చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బి.సోమశేఖర్, ఎంపీటీసీ సెల్వి, నాయకులు రమణయ్య, శ్రీధర్ రెడ్డి, తహసీల్దారు షేక్‌జరీనా, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏఈ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురంలో..

కేవీబీపురం: మండలంలోని కాట్రపల్లి సచివాలయ పరిధిలో 1,300 మందికి జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లను ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. మండల పార్టీ కన్వీనర్ గవర్ల కృష్ణయ్య అధ్యక్షతన కాట్రపల్లిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ మునెమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్ సురేంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బుచ్చినాయుడుకండ్రిగ: వెస్తు వరత్తూరులో..


వరదయ్యపాళెం: మరదవాడ సచివాలయంలో..


శ్రీకాళహస్తి: సర్టిఫికెట్ అందిస్తున్న మల్లికార్జునగౌడ్


రేణిగుంట: సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ


సత్యవేడు: పెద్ద ఈటిపాకంలో...

వరిలో చీడపీడల నివారణపై అవగాహన


ప్రసంగిస్తున్న ఏడీఏ భాస్కరయ్య

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): వరి పంట చిరుపొట్ట దశలో ఉన్నప్పుడు పొటాష్ ఎరువును తప్పక వాడాలని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ భాస్కరయ్య తెలిపారు. తొట్టంబేడు మండలం కొత్త కండ్రిగ గ్రామంలో గురువారం ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. పొటాష్ వాడకం వలన వరిపంటలో చీడల సమస్య తగ్గుతుందని సూచించారు. ధాన్యంలో తాలు గింజలు లేకుండా, నాణ్యంగా ఉండి అధిక బరువు తూగుతుందని వివరించారు. చిరుపొట్ట దశలో ఎకరాకు 40 కిలోల యూరియాతోపాటు 20 కిలోల పొటాష్ ఎరువులు వేయాలని రైతులకు సూచించారు. పొటాష్ ఎరువు ధర పెరిగిందని, నాణ్యతలేని ఎరువులను వాడొద్దని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి డివిజన్ ఏడీఏ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని కోరారు. ఆర్బీకేలలో రైతులకు అందజేస్తున్న పచ్చిరొట్ట, రసాయనిక ఎరువులను వినియోగించుకోవాలని కోరారు. మండలంలో సాగుచేస్తున్న కేఎస్ఎం-1638 రకం ఎన్ను ఆలస్యంగా రావడంపై వ్యవసాయ అధికారి వేణుగోపాల్ రావు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగోలు సురేంద్ర రెడ్డి, రైతులు, ఉద్యాన సహాయకురాలు అహంతి తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో భూమి సారవంతం


మాట్లాడుతున్న శ్యాంప్రసాద్ రెడ్డి

సత్యవేడు: ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కే.శ్యాంప్రసాద్ రెడ్డి కోరారు. గురువారం వ్యవసాయ కార్యాలయంలో రైతులతో ప్రత్యేక సమావేశం జరిగింది. పొలాల్లో జీలుగ, జనుము పంట సాగు చేయడం వల్ల భూమి సారవంతం అవుతుందని ఏఈ మురళి అన్నారు. కార్యక్రమంలో ఏబీబీ మెంబర్లు గోవిందస్వామి, రైతులు పాల్గొన్నారు.

తిరునాళ్లకు సర్వం సిద్ధం


ఉత్సవమూర్తులకు రంగులు అద్దుతున్న కళాకారులు

పిచ్చాటూరు: మండలకేంద్రంలో ధర్మరాజు తిరునాళ్లకు సర్వం సిద్ధం చేసినట్లు సర్పంచ్ కేజీ రోస్‌రెడ్డి తెలిపారు. స్థానిక ధర్మరాజు ఆలయంలోని ఉత్సవమూర్తులకు రంగులు వేసి అందంగా తీరిదిద్దుతున్నారు. ఆలయ ప్రాంగణం శుభ్రం చేసి విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. పట్టణంలో విద్యుత్ తోరణాలు, కూడళ్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ దేవతామూర్తుల కటౌట్‌లు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో తిరునాళ్లు ప్రారంభమై ఈ నెల 23న ఆదివారం బకాసుర వధ, 25న మంగళవారం ద్రౌపదీ కల్యాణం, 28న శుక్రవారం ఉదయం అర్జున తపస్సు, 30న దీక్షాపరుల అగ్నిగుండం ప్రవేశం , 31న వసంతోత్సవం, సాయంత్రం ధర్మరాజు పట్టాభిషేకంతో తిరునాళ్లు ముగుస్తాయన్నారు. తిరునాళ్లు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చేపల సొసైటీలో భాగస్వాములను చేయండి


మత్స్యశాఖ డెప్యూటీ డైరెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న వెంకటాపురం గ్రామస్తులు

తిరుపతి కల్చరల్: చేపలు పట్టుకుని జీవనం సాగిస్తున్న తమను చేపల సొసైటీలో భాగస్వాములను చేయాలని రేణిగుంట మండలం వెంకటాపురానికి చెందిన మత్స్యకారులు కోరారు. వారు గురువారం మత్స్యశాఖ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ తమ గ్రామంలోని చెరువు సొసైటీలో 37 మంది సభ్యులకు స్థానం కల్పించాల్సి ఉండగా 10 మందికి మాత్రమే అవకాశం ఇచ్చారని తెలిపారు. మిగిలిన 27 మందికి అన్ని అర్హతలు ఉన్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. స్పందించిన ఆయన పరిశీలించి అర్హత ఉంటే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వలసలు వెళ్లకుండా మీ ప్రాంతంలోనే చెరువు ఆధారంగా చేపల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

వరిలో వృథా ఖర్చులు వద్దు


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ భాస్కరయ్య

బుచ్చినాయుడుకండ్రిగ: వరి పైరులో కాంప్లెక్స్ ఎరువులు యూరియాతో, గుళికలు, కలిపి వేయడం వల్ల పైరుకు ఎటువంటి ఉపయోగం లేదని, వృథా ఖర్చు అని వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ భాస్కరయ్య తెలిపారు. ఆయన గురువారం బుచ్చినాయుడుకండ్రిగలోని ఆర్‌బీకేలో రసాయనిక ఎరువుల వాడకంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిపంటకు దుక్కిలో రసాయనిక ఎరువులను వాడాలని, పైరులో వాడకూడదన్నారు. యూరియాతో గుళికలను కలిపి వరిపైరుపై వేయడం వల్ల పురుగులు చావవని, వాటి ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. పైరు చిరుపొట్ట దశలో ఎకరాకు 40 కేజీల యూరియాతో పాటు 20 కిలోల పొటాష్ వాడకం వల్ల ధాన్యం నాణ్యత పెరుగుతుందన్నారు. అనంతరం శ్రీకాళహస్తి ఏడీఏ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలని కోరారు. పచ్చిరొట్టి విత్తనాలను రాయితీపై అందజేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ భారతి, ఉద్యానశాఖ అధికారి యామిని, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న చైర్మన్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తిరుపతికి చెందిన డాక్టర్ కేర్ హోమియోపతి ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం భక్తులు, ఆలయ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ కేర్ హోమియో ఆస్పత్రి వారు ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు నూకరత్నం, లోకేష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ కేర్ హోమియోపతి ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికే పెద్దపీట


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: పేద ప్రజల అభ్యున్నతికే జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం ఆయన రేణిగుంట మండలం తండ్లం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఆయనకు మహిళలు కర్పూర హారతులు పడుతూ పూలతో ఘన స్వాగతం పలికారు. ఆయన నవరత్నాల ద్వారా ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి సగటున రూ.4లక్షల నుంచి రూ.5 లక్షల వరకు నవరత్నాల ద్వారా లబ్ధి చేకూరడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ పంచాయతీలో గత ఎన్నికల్లో పోలైన ఓట్లలో 95 శాతం వైఎస్సార్‌సీపీకే వేశారని చెప్పారు. దీన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల నిధులు అందజేస్తున్నారని వివరించారు. ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధి కళ్లముందు గణాంకాలతో కనిపిస్తోందని గుర్తుచేశారు. పేదల సంక్షేమం కోసం ఇన్ని పథకాలు తీసుకొచ్చిన జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్య, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచ్ పాడి సోమలత, ఎంపీటీసీ శశికిరణ్, పార్టీ సీనియర్ నాయకులు జువ్వల దయాకర్‌రెడ్డి, గంగారి రమేష్, మన్యం శ్రీనివాసులురెడ్డి, యోగేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు అయ్యప్ప, అభిలాష్‌రెడ్డి, రమేష్, దాము పాల్గొన్నారు.